ఆటోమాటిక్ పిస్టల్ (ఆత్మరక్షణకు):



ఒకసారి [illegible] గుండ్లను [illegible] దొంగలు, [illegible] నుండి [illegible] వచ్చును. లైసెన్సు అవసరంలేదు. గుండ్లతో ఖరీదు రు 8 లు. [illegible] రు 12/- పోస్టేజి ప్యాకింగు రు. 1/4/-. [illegible] జాబులు యింగ్లీషులో వ్రాయుడు

CALCUTTA WATCH CO. (Sec 396)
Post Box No. 12203, Calcutta.

216508

ఆంధ్రపత్రిక.

ఉచితము

ఒక మహారాజాగారి [illegible] [illegible] (2-150)

ANAND SWAMI,
P. B. 61, Lahore

The Andhra Patrika, Madras. Regd. No: 1118. Vol 32. MONDAY, 13th August, 1945. No. 113. వెల ఒకఅణా. Founder : K. Nageswara Rao.

జపాన్‌కు మిత్రరాజ్యాల అంత్యసందేశము

విదేశాంగమంత్రితో హిరోహిటో సమాలోచన

సైనికచర్యలు ముగిసినట్లు టోకియో రేడియో వార్త

లొంగుబాటువార్త ఏక్షణంలోనైనా వెలువడవచ్చు

లండన్, ఆగస్టు 12: యావత్తు సైనికచర్యలు ఆపుచేయబడినవని టోకియో రేడియో ప్రకటించినది

ఈవార్తను చుంగ్‌కింగ్ రేడియో తిరిగి ప్రసారం చేసినది.

అత్యవసరమైన అత్యంత ప్రధానమైన వార్తలు ఏమైనాఉంటే అదనపు ప్రసారములు ఉండవచ్చునని నిన్న టోకియో రేడియో హెచ్చరించింది.

జపాన్ మున్న ప్రతిపాదించిన సంధిసూచనలకు అగ్రరాజ్య చతుష్టయం తరఫున అమెరికా జవాబు పంపించింది. బ్రిటన్, రష్యా, చైనాలు అమెరికా జవాబును ఆమోదించినట్లున్నూ తెలియవచ్చింది.

11 వ తేదీ రాత్రి చాలా పొద్దుపోయిన తరువాత స్విట్జర్లాండ్ రాజకీయశాఖకు వాషింగ్టన్‌నుంచి ఏదో అత్యవసరసందేశం ఒకటి వచ్చింది.

స్విస్ విదేశాంగశాఖ సహాయకార్యదర్శి వెంటనే జపాన్ రాయబారిని పిలిపించినారు.

జపాన్ ప్రతిపాదనలపై మిత్రరాజ్యాల సమాధానమును జపాన్ రాయబారికి అందజేసి ఉండవచ్చునని విషయజ్ఞులు భావిస్తున్నారు.

జపాన్ లొంగుబాటుకు సంబంధించి ఈ రాత్రి ఏమీ ప్రకటనఉండదని అమెరికన్ అధికారులు తెలిపినారు.

మిత్రరాజ్యాల జవాబు టోకియోకు అందిఉంటుందనీ మరో ఇరవైనాలుగుగంటల్లో జపాన్ అంత్యనిర్ణయం ప్రకటితం కావచ్చుననీ విషయజ్ఞులు భావిస్తున్నారు.

ఆదివారం ఉదయం జపాన్ చక్రవర్తి తన విదేశాంగమంత్రి టోగోను పిలిపించి ఆయన శాఖకు సంబంధించిన విషయముల తెలుసుకొనినాడని రేడియో ప్రకటించింది.

జపాన్ చక్రవర్తి అభీష్టము ననుసరించి ఎవరి విధిని వారు నిర్వర్తించవలసిందని "అసాహి" పత్రిక ప్రజలను హెచ్చరిస్తూ ఒక ప్రధాన వ్యాసం వ్రాసింది.





మిత్రరాజ్యాలన్నింటిలోను అప్పుడే విజయోత్సవ సన్నాహాలు విపులంగా జరుగుతూ ఉన్నవి.

వివిధ రణరంగములలో మాత్రము విరామం లేకుండా సమరం సాగుతూ నే ఉన్నది. టోకియో మీదగానీ, జపాను [illegible]

[illegible]

(2 వ పేజీ చూడుడు)

పాట్స్‌డామ్‌లో జపాన్ యుద్ధం గురించి మిత్రసేనానులతో రష్యన్ సేనానుల సమాలోచన: రష్యన్ జనరల్ ఆంటినాఫ్, అమెరికా సర్వసేనాధిపతి జార్జి మార్షల్ ప్రభృతులు ఇందుగలరు.

మంచూరియాలో రష్యన్ విజృంభణ

జపాన్ రక్షణ శ్రేణి ఛేదన: అమూర్ నది అధిగమనం

జర్మనీయుద్ధంలో ఆరితేరిన రష్యన్‌సేనానుల అధ్వర్యం

మాస్కో, ఆగస్టు 11: ఉత్తర మంచూరియాలో సోవియట్ సేనలు విజృంభించి వీరవిహారం చేస్తున్నవి. అమూర్ నదీ తీరంనుంచి రష్యన్‌దళాలు దక్షిణదిశగా అప్రతిహత పురోగమనం సాగిస్తున్నవి. ఈ ప్రాంత నైసర్గిక పరిస్థితిగాని, అక్కడక్కడ చెదురుగా మిగిలిపోయిన జపాన్‌సేనల తీవ్ర [illegible]

[illegible]

యింది. సోవియట్ విజృంభణలో తొలి దశ సమాప్తమైంది. ట్రాన్స్‌సైబీరియన్ రైలుమార్గానికి శత్రువుల ప్రమాదం పూర్తిగా తొలగిపోయింది. జర్మనీపై యుద్ధంలో పాల్గొన్న రష్యన్ అనుభవజ్ఞులు ఎనుమదినుమ మంచూరియా భూభాగంలో తమ [illegible] నడుపుతున్నారు. [illegible] రెండురోజుల సంఘటనలద్వారా మెరపు యుద్ధం అంటే ఏలాంటిదో జపానువారి క్వాంటంగ్ సైన్యానికి రష్యనులు బోధపడేటట్లు చేశారు.

[illegible]

మార్షల్ వాసిలెవిస్కీ

[illegible]

హేమచంద్ర బారువాగారు

[illegible]

ఆటం రహస్యాలను తెలుసుకొన యత్నం

కాలిఫోర్నియాలో జపాన్ శాస్త్రజ్ఞులు

బెర్కిలే, కాలిఫోర్నియా, ఆగస్టు 9: జపాను, అమెరికాల యుద్ధ ప్రారంభానికి ఒక ఏడాది వెనుక జపాను శాస్త్రజ్ఞానికులు కొన్ని పరమాణు పరిశోధన రహస్యాలు [illegible] సంపాదించడానికి ప్రయత్నించారు కాని విఫలులైనారు. 1938-39 సం|| లలో జపానీస్ శాస్త్రజ్ఞానికులు కొంతమంది కాలిఫోర్నియా విశ్వవిద్యాలయానికి వచ్చి అక్కడ కొంతకాలము న్నారు. అప్పుడు టోకియో ఇంపీరియల్ యూనివర్సిటీలో ఒక సైక్లోట్రాన్ను నిర్మించడానికై అమెరికన్ శాస్త్రజ్ఞానికులు వీరికి [illegible] ఇచ్చి ఇంకా కావలసిన ఇతర సాయం కూడా చేశారు. కాని లేబరేటరీలో ఒక జపానీస్ శాస్త్రజ్ఞానికుడు దొంగతనంగా [illegible] పరిశీలించడం మొదలు నియమాలు కట్టుదిట్టం చేశారు. [illegible], యూకావా, [illegible] అను ముగ్గురు ప్రముఖ శాస్త్రజ్ఞానికులు 1940 లో అమెరికా వెళ్లినప్పుడు లాబొరేటరీలో వీరిని ప్రవేశించ నివ్వలేదు. అమెరికన్ శాస్త్రజ్ఞానికులు అతి మర్యాదతో ప్రవర్తించి వారికి నిరుపయోగమైన విజ్ఞాన విశేషాలన్నీ తెలిపారు.

[illegible]

[illegible] రహస్యాలలో వారి 4900 టన్నుల సైక్లోట్రాన్ ఒకటి. బెర్కిలే దగ్గర ఉన్న రేడియేషన్ లాబొరేటరీ పరిశోధనాలయంగా వాడుతూవచ్చారు; ఆటంబాంబు ఉత్పత్తికి ఇది మర్మస్థానమైనది.

ధనస్వామ్యం సర్వనాశనం

దూరప్రాచ్య యుద్ధ ఫలితం గురించి

సోవియట్ సేనాని అభిప్రాయం

లండన్, ఆగస్టు 10: "దూరప్రాచ్యంలో మిగులుపడ్డటు యుద్ధం ప్రారంభమైతే దానికి జవాబుగా [illegible] ఎదురుదెబ్బకు ధనస్వామ్యవాదుల దగ్గరినుంచి [illegible] కూలిపోతుంది. అవి దూరప్రాచ్యం సైన్యం [illegible] ఇదే నాలిఖయం" అని జనరల్ [illegible] 1937 లో [illegible]

[illegible]

[illegible] గాలామందు సందేహం. అసలు [illegible] గురించి అనేకమంది అనేక రకాలుగా చెప్పుతూ ఉంటారు. [illegible] "ముస్సోలినీ" [illegible]

[illegible]

(2 వ పేజీ చూడుడు)

లారెన్స్‌తో గాంధీజీ పరిచయం

బ్రిటిష్‌మహిళల వోటింగుహక్కు ఉద్యమం జరిగిన రోజులలోనే ఏర్పడింది

మహేంద్రచౌదరిని ఉరితీసినందుకు మహాత్ముని మనోవ్యాకులత

('ఆంధ్రపత్రిక' విలేఖరి)

వర్ధా, ఆగస్టు 10; ప్రస్తుతం ఇండియా మంత్రిగా నియమితులైన పెథిక్ లారెన్స్ మహాత్మాగాంధిలపరిచయానికి సంబంధించిన పాతవిషయాలను కొన్నిటిని మా ప్రత్యేక ప్రతినిధి సేకరించగలిగాడు. బ్రిటన్‌లో స్త్రీల వోటింగుహక్కుకై విజృంభించి ఉద్యమం జరుగుతున్న రోజులలో—1906-7 సంవత్సరంలో వీరు ఉభయులు తొలిసారి కలుసుకున్నట్లు తెలుస్తున్నది. ఆనాడు జరిగిన ఆ ఉద్యమంలో పెథిక్‌లారెన్సు దంపతులు ప్రముఖపాత్రను నిర్వహించారు. ఆ ఉద్యమ సందర్భంలో జరిగిన ఒక సభావేశంలో ఉపన్యసించవలసిందని గాంధిజీని ఆహ్వానించారు. అప్పటినుంచి పెథిక్‌లారెన్సు గాంధిజీకి తెలుసు. ఉత్తరోత్తరా ఉభయులూ ఒకరితో ఒకరు అప్పుడప్పుడు ఉత్తరప్రత్యుత్తరాలు సైతం జరుపుతున్నారు. రౌండ్‌టేబుల్ సభావేశ సమయంలో కూడా ఇద్దరూ కలుసుకొని వుండవచ్చు.

బ్రిటిష్ మహిళల వోటింగు హక్కు సాధనకై ఉద్యమాన్ని ఏపద్ధతిలో జరపాలనే మీమాంస వచ్చినప్పుడు, కొంతమంది అహింసాత్మక విధానాన్ని అవలంబించాలనీ, మరికొందరు ప్రత్యక్షపద్ధతులను అనుసరించాలనీ వాదించారు. అహింసాత్మక విధానాన్నే అవలంబించడం అవసరమని వాదించినవారు దక్షిణాఫ్రికాలో మహాత్ముని సత్యాగ్రహోద్యమాన్ని, దాని ఫలితాన్ని ఉదాహరణగా పేర్కొన్నారు. ఈనాటి ఇండియా కార్యదర్శి పెథిక్ లారెన్స్ ఆనాడు అహింసావాదాన్నే బలపరిచాడు. ప్రత్యక్షవాదులు పోస్టాఫీసులు తగలబెట్టాలనీ, తత్సంబంధమైన ఇతర కార్యకలాపాన్ని సాగించాలనీ సూచించారు.

"ఎవరూ హర్షించలేదు"

ఇండియా కార్యదర్శిగా ఇక పెథిక్ లారెన్స్ ఏమి చేయబోతాడో ఎవరూ చెప్పలేరు. ఇటీవ అధికార స్వీకారానంతరం [illegible]

[illegible]

పుతూ ప్రసంగిస్తాడు. ఆ ప్రసంగంలో కూడా ఏవో [illegible] తప్ప ఏమివుండబోదని ఇక్కడ కొందరంటున్నారు.

పెథిక్‌లారెన్స్ లండనులో ప్రాచ్య విజ్ఞాన సంపదనుగురించి ప్రసంగించాడు. ఆ ప్రసంగాన్నిగురించి మీ అభిప్రాయమేమిటని ఇక్కడ ఒక కాంగ్రెస్ నాయకుణ్ని ప్రశ్నించగా, [illegible] ప్రసంగించాడని, ఆ పాలనను యథాప్రకారం సాగించాలని సమాధానం చెప్పాడు.

కార్మిక ప్రభుత్వం ఏమైనా చేయగలదా?

ప్రస్తుత పరిస్థితి మరీ విషమించకుండా కార్మికప్రభుత్వం ఏమైనా చేయగలదా అన్నదే ప్రధానమైన ప్రశ్న.

స్థిరసంకల్పంతో కార్మికప్రభుత్వం పరిపాలను యథా ప్రకారానికి భిన్నంలేకుండా సాగించగలదా? అందుకు తగిన సన్నాహం ఇప్పటికే ప్రారంభంకాలేదా? న్యూఢిల్లీలో జరిగిన గవర్నర్ల సమావేశం దేశాభివృద్ధి విషయంలో నిరోధకవైఖరినే అవలంబించినట్లు కనిపిస్తుంది. పాపం, బీహారు రాష్ట్రీయయువకుడు మహేంద్రచౌదరిని ఉరితీసివేయడమే ఈ గవర్నర్ల సమావేశ ప్రథమ ఫలితంగా కనిపిస్తున్నది. మహేంద్ర చౌదరిని ఉరితీశారనే వర్తమానం మహాత్ములివారిని విపరీతంగా కలవరపరిచింది. రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారానికై [illegible] చేస్తున్న వైస్రాయి లార్డు వేవెల్ మహేంద్రచౌదరి ఉరిశిక్షను తప్పించలేకపోయినందుకు ఇక్కడ ఆశ్చర్యం కలిగింది. రాష్ట్ర ప్రభుత్వాల తీవ్ర ప్రాతికూల్యం ఫలితంగా వైస్రాయి ఈ యువకుని ఉరిశిక్షను తప్పించలేక పోయారా? "మరచిపోవలసిందీ, మన్నించవలసిందీ" ఉభయత్రావున్నవని వైస్రాయి అన్నాడే, ఆ మాట ఏమైనది? వేవెల్ ప్రకటిస్తున్న [illegible]

[illegible]

(2 వ పేజీ చూడుడు)

కరూరు, రాజ్ టెక్స్

వారి శ్రేష్ఠమైన చేనేత చీరెలు,
కోకలు, బెడ్‌షీట్సు, టవల్సు
ముదలగు రకములనే ఎల్లప్పుడును
ఉపయోగింపుడు.

సంతాన ప్రదాయిని

మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే

వివాహం ఐన తర్వాత చాలాకాలం వరకు బిడ్డలుకలుగని స్త్రీలు మా మందును వాడగా యేడురోజులు పుచ్చుకొన్న సంతానవతులగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్" వాడవలెను. 8 వ రాత్రినుండి నియమం అక్కరలేదు.
ఈ మందు వేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.
ఒక "ప్రెగ్నాల్" సీసాలో 7మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు 0-9-0 వేరు.
ఆర్డర్లను యీ దిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

ఆంధ్రుల అభ్యున్నతికి దారి

శ్రీ నీలంరాజు వెంకట శేషయ్యగారి ప్రసంగం

...పురి, ఆగస్టు 12: "సంపూర్ణారం...

[illegible]

జరిమానాలు

[illegible]

... వస్త్రాలు ఆరాష్ట్రానికే

సన్నవస్త్రములు ఇండియాలో తయారు తక్కువ

...జవాబు

...పట్నం, ఆగస్టు 10: ...

[illegible]

జాతీయ వారోత్సవం

పూనాలో హర్తాల్

[illegible]

కి॥ శే॥ డా॥ అరండేలుగారు

[illegible]

మిత్రరాజ్యాల జవాబు

(1 వ పేజి తరువాయి)

"...మిత్రరాజ్యాలు ... ప్రభుత్వము ..."

"జపాను ... ప్రభుత్వం ఏర్పడాలి. ..."

[illegible]

... ఆజాదు ఉత్తరప్రత్యుత్తరాలు

జిన్నా సవాళ్లకు ఢిల్లీపత్రాల సమాధానాలు

"ఆంధ్రపత్రిక" విలేఖరి

న్యూఢిల్లీ, ఆగస్టు 10: ...

[illegible]

కి॥ శే॥ సర్ యస్. యస్. సర్కారు

[illegible]

గాంధీజీ - ...

(1 వ పేజీ తరువాయి)

[illegible]

శాసనసభల ఎన్నికలు

[illegible]

ఉత్కళాంధ్ర ప్రాంతాలు

బ్రిటిష్ ప్రధానికి సోంపేట ప్రజల కేబుల్

[illegible]

... ఉంది

గాంధిమహాత్ముని అనుతాపము

..., ఆగస్టు 11: ...

[illegible]

వాన్‌గార్డ్ ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, మద్రాసు.

[illegible]

అప్పుడే పునరుద్యోగ సమస్య మొదలా?

[illegible]

1600 ... సముద్యోగులు

[illegible]

ఎన్నికల సౌకర్యాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 9: ...

[illegible]

శ్రీమతి టి. వరలక్ష్మమ్మగారి షష్టిపూర్తి

[illegible]

ప్రకాశంగారి సంచారం

[illegible]

అజీర్ణము పొత్తికడుపులో బాధ కలిగించుచున్నదా?

మీరు పరుగెత్తునట్లు చేయుశక్తికి తోడ్పడుటకు విస్మృతమయిన మీ "28" కి తోడ్పడుడు.

మీ జీర్ణంలో సగం పొత్తికడుపులోనే కలుగును: అనగా 28 అడుగులు ప్రేగులలో కలుగును. అందువల్ల అజీర్ణబాధ కలిగినప్పుడు, కడుపులోను, పొత్తికడుపులోను సక్రమచికిత్సకై పాటుబడుడు. మీకు కావలసినది కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు. అవి విస్మృతమైన 28 అడుగుల ప్రేగులకు తోడ్పాటు నొసంగును.

భోజనమునకు ముందు, తరువాత, ఒక కార్టర్సు లిటిల్ లివర్ మాత్ర తీసికోనండి. వాటిని డైరెక్షన్సు ప్రకారం తీసికొనండి. అది మీ కడుపులోను, ప్రేగులలోను, 3 ప్రధానమైన జఠరరసములు సక్రమముగా ప్రవహించుటకు తోడ్పడును. అవి మీరు తినిన అహారము ప్రకృతి సిద్ధముగా జీర్ణమగునట్లు చేయును. ఆపాదశిరోపర్యంతము మీకు కలుగు హాయిదనము మిమ్ములను చూచి చాలమంది అనుభవించెదరు. అయితే మీరు అసలు కార్టర్సు లిటిల్ లివర్ మాత్రలు మీ కెమిస్టునుండి నమ్మకముగా తెచ్చుకొనుడు. IT. TL.



కలకత్తా, బొంబాయి, మద్రాసు, కొచ్చిన్ ఢిల్లీ మరియు కరాచీయందు చిల్లరధర. ఒక్కొక్కటి రూ. 0-4-6. ఇతర చోట్లయందు రూ. 0-5-0.
హెచ్చుగా చెల్లించవద్దు
EVEREADY
NATIONAL CARBON CO. (INDIA) LTD., Calcutta, Bombay, Madras, Cochin, Delhi and Karachi.

పొడుగుగా పెరుగుటకు



16 రోజులలో 1 మొదలు 4 అం॥లవరకు ఎక్కువ పెరగవచ్చును. గ్యారంటీ ఇవ్వబడును. మీరు పొట్టిగావున్నారంటే, మీశరీరంలో 200 పెరుగుదుగ్రంధులు పనిచేయడంలేదని తాత్పర్యము. టాల్స్పైన్ శాస్త్రీయప్రక్రియ. ఈ గ్రంధులను క్రమపరిచి 16 రోజులలో మీ యెత్తును పొడిగించును.
టాల్స్పైన్ బిళ్లలు ఇంగ్లండులో ఒక గొప్ప లేబరేటరీలో తయారుచేయబడినది. ఆ విధానము వైద్యులందరు తెలిసికోవచ్చును. రోజుకు 2 బిళ్లలు వంతున 16 రోజులు తీసికొనుడు. అంగుళాలు అంగుళాలుగా మీయెత్తు హెచ్చుచున్నట్లు గమనింపగలరు. అనేకమంది యీ గ్రంధుల ఆహారమువల్ల యేర్పడిన ఫలితములకు ఆశ్చర్యపడ్డారు.
టాల్స్పైన్ గ్రంధుల అహారపు ప్రతి ప్యాకెటుతో గ్యారంటీ పంపబడును.
ఇతర అనుకరణలు తెసికోవద్దు. టాల్స్పైన్ Talspine పేరు చూచి తీసికొనుడు.
ఖరీదు ప్యాకెటు రు. 5-8 పోస్టేజి ప్యాకింగు రు. 1/- అధికము.
రోజూ ఎక్కువ అద్భుతఫలితాలు అందుచున్న అనేక యోగ్యతాపత్రాలు వచ్చుచున్నవి.
MADE IN ENGLAND
TALSPINE
GLAND FOOD TABLETS
డిస్ట్రిబ్యూటర్లు:
ది బ్రిటిష్ ట్రేడింగ్ కంపెనీ.
సవాడ్ బిల్డింగు, రామన్ కుల్ లండ్ నన్ను రిమిటెడ్ మెదుట
Dept.(A.M.)327. హార్బర్ బీచ్రోడు, బొంబాయి

జాతీయ వారోత్సవాలు

ఆంధ్రదేశంఅన్ని జిల్లాలలోను, పట్నాలలోను—గ్రామాలలోను—నిషేధాజ్ఞలున్న చోట్లతప్ప ఆగస్టు 9 జాతీయ వారోత్సవాలు ఉత్సాహంగా జరిగినవి.

శ్రీకాకుళం

ఆగస్టు 9 న జరిగిన సభలో గరిమెళ్ళ కుమారస్వామిగారు ఉపన్యసిస్తూ 1942 ఆగస్టు 9 నుంచి జరిగిన సంగతులను గూర్చి ముచ్చటించారు. ఆగస్టు తీర్మాన తాత్పర్యమును వివరించి జాతీయవార విశేషమును ఉద్ఘాటించారు.

నరసన్నపేట

ఉత్తర విశాఖ కాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్షుడు గేదెల చంద్రయ్య నాయుడుగారి పెద్దరికాన దేశనాయకుల పటాలతో గొప్ప ఊరేగింపు జరిగిన మీదట చంద్రయ్య నాయుడుగారు జిల్లా కాంగ్రెసు కార్యాలయంపై జాతీయ పతాకం ఎగరేశారు. జి. వి. రమణమూర్తిగారు ఆగస్టు తీర్మానం చదివి, తాత్పర్యం విశదీకరించి, స్వర్గత వీరులను స్మరించారు.

అనకాపల్లి

ఊరేగింపు అనంతరం మాడెం సన్యాసిగారి అధ్యక్షతన సభ జరిగింది. దివంగత వీరుల ఆత్మకు శాంతికోరుతూ తీర్మానించారు.

కాకినాడ

కంచాల కృష్ణమూర్తిగారి అధ్యక్షతన పట్నవిద్యార్థి కాంగ్రెసువారు చేసిన సభలో బి. హేమచంద్రభాస్కరరావు, కె. రఘుపతి గారలు ఆగస్టుతీర్మాన ప్రాధాన్యతను తెలిపారు. సభవారు స్వర్గత వీరులను స్మరించారు.

బెజవాడ

కొద్దిపూటకూటిల్లు వద్దగా మినహాగా హరతాళం జరిగింది. నిషేధాజ్ఞలును రాష్ట్రపతి ఆదేశానుసారం స్థానిక కాంగ్రెసువారులు ఉల్లంఘించలేదు.

బందరు

బందరులోను నిషేధాజ్ఞనుబట్టి ఊరేగింపులు, సభలు జరగకపోయినా విద్యార్థులు అనేకులు పాఠశాలలకు పోక ఉపవాసంచేశారు. చరఖాసంఘమూ, మహిళామండలివారును నూలువడకు ప్రదర్శనం చేశారు. పట్టణకాంగ్రెసుసమితి కార్యాలయంలో కా. పూర్ణ మల్లికార్జునుడుగారు ఆగస్టుతీర్మానం వివరించారు. జాతీయ సేవాసంఘంవారు పతాకప్రతిష్ఠచేశారు.

చల్లపల్లి

ఏ. యస్. ఆర్. శర్మగారి అధ్యక్షతన విద్యార్థి కాంగ్రెసువారు (నిషేధాజ్ఞను బట్టి) కార్యాలయంలోనే సభ చేశారు. సభాధ్యక్షుడును, పింగళి వీరాంజనేయులు, వి. వి. గోపాలకృష్ణశర్మ, ఇ. వి. సుబ్బారావు, జి. వీరరాఘవయ్య, ఏ. కృష్ణారావుగార్లు ఉపన్యసించారు.

గుడ్లవల్లేరు

జాతీయ వారోత్సవసభలో కీర్తిశేషులైన దేశవీరులను స్మరించారు.

గుంటూరు

గుంటూరుజిల్లా విద్యార్థి కాంగ్రెసు కార్యాలయంలో కె. వి. సుబ్బయ్యగారు జాతీయపతాక ప్రతిష్ఠచేశారు. చావలి సూర్యనారాయణగారు ఆగస్టు తీర్మానం పఠించారు.

పెనుమాక

గుంటూరు తాలూకా పెనుమాకలో ఉదయం పతాకోత్సవానంతరము రాట్న ప్రదర్శనం జరిగినది. సాయంత్రం సంబూరు మధుసూదనరావుగారి అధ్యక్షతన జరిగిన సభలో మేకా కోటిరెడ్డిగారు వారి ప్రాముఖ్యతను వివరించారు. సభాధ్యక్షుడు ఆగస్టు తీర్మానం చదివారు. సభవారు దేశవీరులను స్మరించారు.

సత్తెనపల్లి

సీతారామశాస్త్రి, వీరభద్రరావు, వరసింహారావు, కృష్ణమూర్తి మున్నగువారు సభలో ఉపన్యసించారు. బలిపోయిన భారతవీరులను తలచుకున్నారు.

గురజాల

సూత్రయజ్ఞంచేశారు. కొప్పూరి వెంకయ్యగారు 1942 ఆగస్టు అనంతర చరిత్రను సింహావలోకనం చేశారు. సభ వారు దేశసేవలో ఆహుతి అయిన వారిని స్మరించారు.

ఒంగోలు

ఉదయం జండాప్రతిష్ఠ అయిన తర్వాత సాయంత్రము సభలో తాలూకా కాంగ్రెసు అధ్యక్షుడు రామచంద్రుని వెంకటప్పగారు ఉపన్యసించారు. ఆగస్టు తీర్మాన ప్రాధాన్యతను వివరించారు. 10 ఉదయం తాలూకా కాంగ్రెసు ఎసెంబ్లీ కార్యాలయం ఉపక్రమించారు.

నరసరావుపేట

తాలూకాకాంగ్రెసు సమితివారు వీరసంస్మరణచేసి ఆగస్టు తీర్మానం ప్రచురించిన సభ కోసు బ్రహ్మానందరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది. సభాధ్యక్షుడు తీర్మాన తాత్పర్యం తెలిపారు.

పొన్నూరు

పూర్తి హరతాళము జరిగినది. ఏర్పాటైన సమావేశములో గొల్లపూడి సీతారామ శాస్త్రిగారు యీవార ప్రాముఖ్యతనుగురించి, నిర్మాణ కార్యక్రమమును గురించి ఉపన్యసించారు.

ఆత్మకూరు

కర్నూలుజిల్లా ఆత్మకూరు గ్రామంలో అంబటి రామిరెడ్డిగారి అధ్యక్షతన సభజరిగినది.

జమ్మలమడుగు

టి. పుల్లారెడ్డిగారి అధ్యక్షతన జరిగిన సభలో బి. సుబ్బరాయశెట్టి, యస్. రంగప్ప మున్నగువారు ఉపన్యసించారు.

అనంతపురం

జాతీయ వారోత్సవ సభాధ్యక్షత వహిస్తూ కె. యస్. రాఘవాచార్యులుగారు ఆగస్టు తీర్మానం చదివి తాత్పర్యం విశదీకరించారు. స్వర్గతవీరులను స్మరిస్తూ సభవారు 10 నిమిషాలసేపు నిలచి మౌన ప్రార్థనచేశారు.

ప్యాపలి

కె. యల్. నారాయణరావు గారి అధ్యక్షతన జరిగిన సభలో ఆగస్టు ఉద్యమంలో బలిపోయిన వీరులకు జోహారు లన్నారు.

నెల్లూరు

బెజవాడ గోపాలరెడ్డిగారి అధ్యక్షతన వీర సంస్మరణసభ జరిగినది. రాట్నప్రదర్శనము అయినది.

కోరుటూరు

నెల్లూరుజిల్లా కోరుటూరులో గంథవరపు హనుమారెడ్డిగారి అధ్యక్షతన బహిరంగసభ జరిగినది.

బళ్లారి

సాంబమూర్తి మైదానంలో బి. వెంకోబరావుగారి అధ్యక్షతన సభ జరిగినది. జిల్లాకాంగ్రెసు ఎసెంబ్లీ అధ్యక్షుడు టి. సుబ్రహ్మణ్యంగారు 1920 నుంచీ జరిగిన చరిత్రనుసింహావలోకనంచేశారు. దేశస్వరాజ్యంకోసమై ప్రాణార్పణచేసినవారిని సభవారు స్మరించారు.

నంద్యాల

కాంగ్రెసు ఎసెంబ్లీ వారు జాతీయ వారోత్సవాలు ప్రారంభించారు. జండా ప్రతిష్ఠ, ప్రభాత భేరీలు ఉదయం జరిగినవి. సాయంత్రం వాద్యాలతో ఊరేగింపు జరిగిన మీదట కైప సుబ్రహ్మణ్య శర్మగారి అధ్యక్షతన బహిరంగసభ ఏర్పాటైనది. రేవనూరు రామారావుగారు ఆగస్టు తీర్మానం వినిపించారు.

గిద్దలూరు

కందుల సుబ్బిరెడ్డిగారి అధ్యక్షతన తాలూకా కాంగ్రెసు సమితివారు సభ చేశారు. అంతకు ముందు పెద్ద ఊరేగింపు జరిగింది. సభాధ్యక్షుడు వీర మహాత్ములను స్మరిస్తూ 1942 ఆగస్టు ఉద్యమానికి సాటి 1857 విప్లవమే నన్నారు. బలరామరెడ్డిగారు మాట్లాడుతూ జాతీయవార ప్రాముఖ్యమును, ఆగస్టు తీర్మాన విశిష్టతను తెలిపారు.

తిమ్మనచర్ల

ఏ. రాయప్పగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో సభవారు దేశానికై ప్రాణత్యాగంచేసిన వీరమహాత్ములను స్మరించారు. అనంతరం రాయప్పగారు నిర్మాణ కార్యక్రమ తాత్పర్యం విశదీకరించారు.

బి. వీరభద్రప్పగారి అధ్యక్షతన ఆర్యవైశ్య యువజన సంఘంవారు కూడా సభ చేశారు. పి. బాలసుబ్బయ్యగారు ఉపన్యసించారు.

కర్నూలు

ఊరేగింపు తర్వాత సాయంత్రము ఆర్. తిప్పారెడ్డిగారి అధ్యక్షతన సభ జరిగినది. జిల్లా రైతుసంఘాధ్యక్షుడు వై. స్వామిరెడ్డిగారు ఉపన్యసిస్తూ 1942 ఆగస్టు అనంతరం సభ్యలకు దారితీసినవారు దేశద్రోహులు, వానిలో ప్రాణాలు మరణించినవారు చిరస్మరణీయులై దేశభక్తులు అంటూ వారికి జోహారు లర్పించారు. పి. హనుమంతరావు, సుద్రం వెంకటరెడ్డిగార్లుకూడా ఉపన్యసించారు.

బాపట్ల

కాంగ్రెస్‌సమితి, యువ, విద్యార్థి కాంగ్రెసులవారు సభచేశారు. 3 సంవత్సరాలకు మళ్ళ ఆగస్టు 9 న గాంధీచౌకులో జండా ఎగరవేశారు. సాయంత్రం నగరం తోరణాలతో అలంకరించారు. మూడుముచ్చటలై దీపావళి పండుగ జ్ఞాపకం వచ్చినది. వేదాంతం వాసుదేవరావుగారి అధ్యక్షతన జరిగినసభలో పి. యల్. సుందరరావుగారు ఉపన్యసించారు. దేశానికై ప్రాణాలిచ్చిన వారిని సభవారు స్మరించారు. 10 లేదీన సాగివిజయరామరాజుగారి అధ్యక్షతన జరిగినసభలో వేదాంతం వాసుదేవరావు, గొట్టుకూరు వసంతరావు మున్నగువారు ఉపన్యసించారు.

తెనాలి

తెనాలి సేవసదన్ క్లబ్ లో ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ ఎసెంబ్లీ అధ్యక్షుడు కల్లూరి చంద్రమౌళిగారు జాతీయ వారోత్సవ సందర్భమున పతాక ప్రతిష్ఠచేశారు.

రవీంద్రవర్ధంతి

విజయనగరం

డి. వి రమణగారి అధ్యక్షతను విద్యార్థి సంఘంవారు సభ జరిపారు. ఎస్ టి. రంగాచారి, ఎస్. వి. సూర్యనారాయణగార్లు మాట్లాడారు.

అనకాపల్లి

ఆకెళ్ల సత్యనారాయణగారి అధ్యక్షతను విద్యార్థి కాంగ్రెసువారు సభజరిపారు. జనమంచి సీతారామస్వామి, సీతాంబరం వెంకటకృష్ణమాచార్యులుగార్లు మాట్లాడారు.

పెదవడ్లపూడి

నాగళ్ల సాంబయ్యగారి అధ్యక్షతను సభజరిగింది, వై. రామశేషారావుగారు మాట్లాడారు.

రాజమండ్రి

ఎస్. నరసింహ అయ్యంగారి అధ్యక్షతను విద్యార్థి కాంగ్రెస్‌వారు సభచేశారు. జయంతి గంగన్న, రాయసం వెంకటశివుడు, ఆర్. ఎస్. శర్మగార్లు మాట్లాడారు.

స్థానిక యువజన, అభ్యుదయ రచయితల, మహిళా సంస్థలవారు అడవి శంకరరావుగారి అధ్యక్షతను సభ జరిపారు. కవి కొండపల వెంకటరావు, సందూరి బంగారయ్య, మద్దూరి శివరామకృష్ణయ్య, పాలకోడేటి సూర్యప్రకాశరావు పిలకాగణపతిశాస్త్రిగార్లు మాట్లాడారు.

ప్రేమ సమాజంవారుసోమిన కామేశ్వరరావుగారి అధ్యక్షతను సభ జరిపారు. జనమంచి కామేశ్వరరావుగారుమున్నగువారు మాట్లాడారు.

హిందీ విద్యార్థులు ఆర్. బి. వెంకయ్యలగారి అధ్యక్షతను సభచేశారు.

పామర్రు

బొమ్మారెడ్డి సోమిరెడ్డిగారి అధ్యక్షతన జరిగినసభలో యలమంచిలి బాలకోటయ్య కొండపల్లి సీతారామయ్యగారలు ఉపన్యసించారు.

కపిళేశ్వరపురం

రామచంద్రపురం తాలూకా కపిళేశ్వరపురంలో బులుసు సుబ్బారాయుడుగారి అధ్యక్షతన జరిగినసభలో వేమవరపు వేంకటరమణ, నలమాటి సూర్యనారాయణ మున్నగువారు రవికవినిగురించి ఉపన్యసించారు.

పెడన

యువజనసంఘంవారు చేసిన సభలో తాతినేని సూర్యప్రకాశరావుగారు రవీంద్రుని రాజకీయ భావనను గురించి ఉపన్యసించారు.

చిలకలూరి పేట

ఆంధ్రప్రజానాట్యమండలివారు రవీంద్ర వర్ధంతి సందర్భమున ప్రతిమ అనే బెంగాలు కరువు నాటకం ఆడారు.

పెనుగొండ

దేశల సూర్యనారాయణగారి అధ్యక్షతన జరిగిన సభలో కోడిపల్లి అప్పన్న, తాడి సుబ్బారెడ్డి, చిలువూరి ముత్యాలు, వనగం శంకరం మున్నగువారు ఉపన్యసించారు.

వార్తావళి

బెజవాడలో స్థానిక విద్యార్థి కాంగ్రెస్ ప్రచారకుల సమావేశం గరిమెళ్ల రామశాస్త్రిగారి అధ్యక్షతను ఈ 6 న జరిగింది. జిల్లా విద్యార్థి కాంగ్రెసు వార్షికోత్సవాలకు శాస్త్రి కృష్ణగారిని కార్యదర్శిగా ఎన్నుకున్నారు. వార్షికోత్సవాలు ఈ 25, 26 లలో జరప తీర్మానించారు.

కుప్పన విశ్వనాథంగారు అఖిలభారత చేనేత బోర్డుకు మెంబరుగా ప్రభుత్వ నియమితులయిన సందర్భంలో పెద్దాపురం చేనేత వర్తక సంఘంవారు విశ్వనాథంగారికి జిల్లా కంట్రోలు ఆఫీసరు అధ్యక్షతను తేనీటి విందు చేశారు.

కొవ్వూరుతాలూకా బ్రాహ్మణగూడెం యువజన కాంగ్రెసుకు మాధవరెడ్డి తాతయ్యగారు అధ్యక్షులుగానూ, మాధవరెడ్డి అప్పారావుగారు కార్యదర్శిగానూ కార్యవర్గం ఎన్నికలు జరిగినవి.

నరసన్నపేటలో తాలూకా చేనేత పారిశ్రామికుల సభ రాపర్తి జగన్నాధరావుగారి అధ్యక్షతను జులై 29 న జరిగింది. అక్కల కోటయ్యగారు మాట్లాడారు.

తిలక్ వర్ధంతి

పెడన

బందరు తాలూకా కాంగ్రెసువారు పెడనలో ఘంటసాల సూర్యప్రకాశరావుగారి అధ్యక్షతన జరిపారు. మానికొండ సత్యనారాయణశాస్త్రిగారు మాట్లాడారు.

విజయనగరం విద్యార్థి సంఘం యువజన సాహిత్య సభ జరిగింది. ఎస్. వి. సూర్యనారాయణగారు అధ్యక్షత వహించారు. కె. వి. కె. వల్లభరావు, ఎస్. టి. రంగాచారి, ఎం. వి. శాస్త్రిగార్లు మాట్లాడారు.

ఆంధ్రమహాసభ

కార్యవర్గసభ నంద్యాలలో జరుగును

గా. హరిసర్వోత్తమరావుగారు యిట్లు వ్రాయుచున్నారు:—ఆంధ్రమహాసభకార్యవర్గ సమావేశము ఆదివారము 26 వ తేదీ సాయంకాలము 5 గంటలకు నంద్యాలలో జరుగును.

ఎన్నికల తేదీలు; మహాసభ 24 వ సమావేశం ఎచ్చట ఎపుడు జరపాలి; ఒరిస్సా డామినైలు సమస్య; ఉత్తర విశాఖ కరువుగూర్చి డా॥ గురుమూర్తిగారి నివేదిక మున్నగు విషయములు చర్చింపబడును.

కొవ్వలిలో 38 మంది ఎరెస్టు

ఏలూరు, ఆగస్టు 7: కొవ్వలి గ్రామస్థులను మొత్తం 38 మందిని ఏలూరు పోలీసువారు ఎరెస్టుచేసి జామీనుపై వదిలారు. వీరిలో 33 గురు హరిజనులు, 5 గురు కమ్మవారు. జులై 29 న కొవ్వలి హరిజనులలో రెండు కక్షులవారికి జరిగిన సంఘర్షణను బట్టిన్నీ ఆ రాత్రి హరిజనులు కొందరు గ్రామ మునసబును మరి యిద్దరిని అడ్డగించి కొట్టినారన్న కేసును పురస్కరించుకొనిన్నీ యీ ఎరెస్టులు జరిగినవి.

ఏలూరు విద్యార్థి కాంగ్రెసు

ఏలూరు, ఆగస్టు 7: గద్దే విష్ణుమూర్తిగారి అధ్యక్షతన నిన్న సాయంత్రం కాంగ్రెసు ఆఫీసులో ఏలూరు విద్యార్థి కాంగ్రెసు మహాసభ జరిగినది. బడేటి వెంకటేశ్వరరావుగారు అధ్యక్షుడుగను, పి. సీతారామయ్యగారు ఉపాధ్యక్షుడుగను, పి. శేషయ్యగారు ప్రధాన కార్యదర్శిగను, యం. రమణరావుగారు సహాయ కార్యదర్శిగను ఎన్నికలు జరిగినవి.

బ్రాహ్మణతర్ల

టెక్కలి తాలూకా చేనేత పారిశ్రామిక మహాసభ బ్రాహ్మణతర్లలో కాశిన బసవరాజుగారి అధ్యక్షతను జరిగింది. కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, విద్యార్థి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కె. ఎస్. తిలక్‌గారు జండా ఎగరేశారు. అక్కల కోటయ్యగారు సభను ప్రారంభించారు. దేశంలో బట్టలకొరతను నిర్మూలించాలి అంటే, మగ్గాలకు పని విరివిగా కల్పించి, కొత్త మగ్గాలను ప్రోత్సాహపరుస్తూ, నూలు విరివిగా సప్లయిచేయాలి అని ఆచార్యరంగాగారు చెప్పారు. రాపర్తి జగన్నాధరావు, బెండి కూర్మదాసు, కొర్ల హరికృష్ణ చౌదరి, మల్లికార్జునరావుగార్లు మాట్లాడారు.

విరాళం

హిందూపురంలోని సేవామందిరం కార్యకర్త హా. నరసింగరావుగారు ఇలా వ్రాస్తున్నారు. సేవామందిరం ఆవరణలో విద్యార్థి నిలయానికి స్థానిక కాంగ్రెసు అభిమానులూ, మ్యునిసిపల్ మాజీ చైర్మనూ అయిన ఎం. ఎస్. అశ్వత్థయ్యగారు తమతల్లి పేర రు. 3 వేలు విరాళం ఇచ్చారు.

సానుభూతి సభ

అవనాని, ఆగస్టు 8: బళ్లారిజిల్లా గ్రామోద్యోగుల సంఘమువారు శ్రీ కల్లుదేవకుంట శివారెడ్డిగారి మృతికి సానుభూతి తెలిపే నిమిత్తము లింగనగౌడ్ గారి అధ్యక్షతను అత్యవసర సమావేశం జరిపారు. సుమారు 80 మంది గ్రామోద్యోగులు సభకువచ్చారు. ఏ. ప్రహ్లాదరావుగారు సానుభూతి తీర్మానమును ఉపపాదిస్తూ గ్రామోద్యోగుల ఉద్యమానికి శివారెడ్డిగారుచేసిన సేవలను వివరించారు. తీర్మానము ఏకగ్రీవముగా ఆమోదింపబడినది.

కీ॥ శే॥ కల్లుదేవకుంట శివారెడ్డిగారు స్వగ్రామంలో కొద్దిరోజులక్రితము స్ట్రోక్ రోగంవలన అకస్మాత్తుగా కాలంచేశారు. వీరు ఆవనాని తాలూకా గ్రామోద్యోగ సంఘానికి అధ్యక్షులుగా ఉండేవారు. 1942 సెప్టెంబరులో ఉద్యమానికి సహాయముచేయను గ్రామోద్యోగులను ప్రోత్సహించారని సర్కారువారు వారిని వేలూరుజైలులో డిటెన్ చేసి 1944 లో విడిచారు. తర్వాత డిపార్టుమెంటల్ విచారణచేసినవారికి పై నేరాలు రుజువు కానందున తిరిగి గ్రామ మునసబు పనిని వారికిచ్చినారు.

ఉత్కళచేనేత సభ

ఉత్కళ చేనేతవారల సభ ఆగస్టు 4 న కటకంలో కాశిన బసవరాజుగారి అధ్యక్షతన జరిగినది. అఖిలభారత చేనేత బోర్డుకు ఏ. యస్. యన్. మూర్తిగారిని ఒరిస్సా ప్రతినిధిగా ఎన్నుకొని వారిని నామినేట్ చేయించవలసినదిగా ఒరిస్సా ప్రభుత్వాన్ని కోరారు. నాగపురంలో జరిగే మహాసభకు ఏ. యస్. యన్. మూర్తిగారిని ప్రతినిధిగా ఎన్నుకొన్నారు. ప్రస్తుతం కృశిస్తున్న చేనేత పరిశ్రమను కంట్రోలు పెట్టి పోషించవలెనని తీర్మానించారు. అన్ని రాష్ట్రాలలోని నేతవారల స్థితిని గురించి శ్రద్ధచేస్తున్న కాశిన బసవరాజుగారిని అభినందించారు.

బియ్యం, పిండిమిల్లు యజమానుదారు
దుమెరీ వాడుకదారు అందరికి
"అలిరాక్స్" సింతటిక్ దుమెరీ
"అలిరాక్సు" సరియైన దుమెరీ
"అలిరాక్సు" సప్లయి డిపార్టుమెంటువారిచేతను, ఇండియన్ రైల్వేలచేతను, వైమానికశాఖచేతను ఆమోదింపబడి కొనబడుచున్నది. తయారుచేయువాడు:
THE SHEVROY BAUXITE PRODUCTS CO., Ltd., Yercaud P. O.
ఇతర వివరములకు:—
M/s GORDON WOODROFFE & CO., (Madras) Ltd.,
Post Box No .42. : : MADRAS

రాజా స్నో

ముఖమునకు తేజస్సునొసగి ముఖలావణ్యము పెంపొందించును.
రాజా స్నో హెయిర్ ఆయిల్
మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టువంటి మెత్తని కురులను పెంచును.



గుమాస్తాలు
రాయల్ ఇండియన్ నేవీలో రైటర్ల పనులు, భారత సైన్యములో మరియు గుమాస్తాల భారత సైనిక దళములో రాయల్ ఇండియన్ వైమానిక దళములో గుమాస్తాల పనులు ఖాళీగాయున్నవి
విలువయిన శిక్షణ
ఈ ఉద్యోగములలో సేవానిలో నైనను శిక్షణపొంది అనుభవజ్ఞులైనట్లయితే యుద్ధానంతరం ఖాళీ వాణిజ్య విధానములలో ఎక్కువగా సహాయపడును.
మంచి జీతములు ఉచిత భోజనము ఉచిత దుస్తులు
ఉచిత వసతి గృహములు ఉచిత వైద్య సహాయము
ఉద్యోగములకు కావలసిన యోగ్యతల వివరములు దగ్గరగావుండు క్రింద కనబరచిన ఆఫీసులలో దేనికైనను వ్రాయుడు
మద్రాసు: ...
బెంగుళూరు: ...
విజయనగరం: ...
బెజవాడ: బందరు రోడ్డు.
వెల్లూరు: 15 ఆఫీసర్సు లైన్సు.
మైసూరు: గాంధీ స్క్వేర్.
AAA 154

MACHINERY FOR SALE

60 HP Tangees Gas Engine Woodrefuse Plant with tar extractor in good condition. (Correspondence in English).

Apply to:—
S. DORAISAMY & SONS,
Palakarai, Trichinopoly.

కావలెను

మహారాజావారి సంగీత కళాశాలలో భరత నాట్యము బోధించుటకు నెలకు రు. 50/-ల మీద ఒక ప్రొఫెసరు కావలెను. దరఖాస్తులు క్రింది సంతకముదారుచే ది. 1-9-45 వరకు తీసికొనబడును. సెలెక్టు కాబడిన అభ్యర్థి ప్రైవేటు ట్యూషనులు చెప్పుకొనుట అనుమతింపబడును. ఇందుకు విజయనగరములో విశేషముగా అవకాశము కలదు.

విజయనగరం ఎస్టేటు, విజయనగరం. } సి. ఎ. రామకృష్ణన్, ఎస్టేటు కలెక్టరు.

నోటీసు

హైకోర్టు ఆఫ్ జుడికేచర్, మద్రాసు

సాధారణ ఒరిజనల్ సివిల్ జూరిస్‌డిక్షను 1944 సం. సి. యస్. నెం. 247.

వాదులు:—ఎ. అబ్దుల్ కరీం అండ్ కో., ప్రొప్రయిటర్లు: "కరీంబీడీ", మరియు "కరీం జూనియర్ బీడీ", మద్రాసు.

ఎదిరి

ప్రతివాది:—ఎం. సయ్యద్ అబ్దుల్ సత్తార్ సాహెబ్, బీడీవర్తకుడు, ఉల్‌సూరు, బెంగుళూరు కంటోన్‌మెంటు.

పై దావాలో ప్రతివాదిని "క్రీం బాటిల్ జాడిబీడీ", "క్రీం జూనియర్ బీడీ" అనుపేరుక్రింద బీడీలను తయారుచేయుటగాని, అమ్ముటగాని నివారించుచును, వుపయోగింపబడని రాపరులు, బ్లాకులు మొదలయినవి రెండువారములలో డెలివరు చేయవలసినదనియు ది 8-8-45 న హిస్ లార్డుషిప్ న్యాయమూర్తి క్లార్కుగారు డిక్రీ ఇచ్చియున్నారు. కాబట్టి ఇకముందు పైచెప్పిన "క్రీం బాటిల్ జాడిబీడీ", మరియు "క్రీంజూనియర్ బీడీ" ఎక్కడగాని అమ్ముట వాదుల హక్కులకు భంగకరమనియు, హైకోర్టు డిక్రీకి విరుద్ధమనియు ప్రజలకు ఇందుమూలముగా తెలియబరచడమైనది.

ఎ. అబ్దుల్ కరీం అండ్ కో., 55, బేషన్ బ్రిడ్జిరోడ్డు, మద్రాసు.

ఇండియన్ బ్యాంక్ లి.

హెడ్డాఫీసు: "ఇండియన్ బ్యాంక్ బిల్డింగ్సు" నార్తుబీచిరోడ్, మదరాసు.

లోకల్ ఆఫీసులు: యెస్‌ప్లనేడ్, ట్రిప్లికేన్, మైలాపూరు, త్యాగరాయనగర్, మౌంటురోడ్డు, పరశువాకం బొంబాయిలోను, మద్రాసు ప్రెసిడెన్సీలో అన్ని ముఖ్యమైనస్థలాల్లో బ్రాంచీలు సబ్ఆఫీసులు కలవు.

జారీచేసి, చందా వేయబడిన

మూలధనము	రు.	60,00,000
చెల్లించినమూలధనము	,,	33,66,622
రిజర్వుఫండు	,,	35,00,000
30-6-45 తేదికి డిపాజిట్లు		12½ కోట్లు

అన్నిరకముల బ్యాంకింగు వ్యాపారము చేయబడును.

వివరములకు బ్యాంకు యే ఆఫీసుకైనవ్రాసి తెలిసికొనవచ్చును.

ఎన్. గోపాల అయ్యర్, సెక్రటరి.

B.N. 10'.

కుష్ఠు

బొల్లి, సెగ, సవాయి, మొదలైన సకల మేహములకు గ్యారంటీ చికిత్స.

10 భాషలలో క్యాటలాగులు, యోగ్యతాపత్రములు ఉచితము

రెడ్డి అండ్ కో (రిజిష్టర్డు) గోపాలపురము, తణుకు.

స్వస్తికిండియా బామ్

అన్నినొప్పులు, వాపులు నివారిణి ఒక డబ్బు సీసాలలో ప్రతిచోట దొరకును.

స్వస్తికిండియా లేబరేటరీస్, బొంబాయి.

జిల్లా ఏజంట్లు కావలెను.

కాయ

గంటలలో నీరసవృద్ధి గల్గించు దివ్యౌషధము

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, G. T. Madras.

మద్రాసులో స్వాతంత్ర్య వారోత్సవాలు

మద్రాసు ఆంధ్రకాంగ్రెసు స్వరాజ్య వారోత్సవాలలో రెండోరోజు మతసఖ్యతా దినోత్సవం మహాజనసభహాలులో సభ: ఎడమనుంచి కుడికి నిలబడినవారు. (1) బచ్చు జగన్నాథదాసు (2) ఖాసా సుబ్బారావు (3) ఎస్. ఎం. ఫాసిల్ (4) తట్టా రాఘవాచారిగారలు.



మదరాసులో ఆంధ్ర కాంగ్రెసు ఉత్సవాలు హరిజన దినోత్సవం: చూళైలో 11 వ తేదీన జరిగిన బహిరంగసభ కూర్చున్నవారు (1) తట్టా రాఘవాచారిగారు (2) డా|| బి|| భాష్యం అయ్యంగార్.

అహింసా సిద్ధాంతం బుజువయింది

ఆటమికు బాంబు ప్రమాదంగూర్చి ఖాసా సుబ్బారావుగారు

మదరాసు, ఆగస్టు 11: శ్రీ ఖాసా. సుబ్బారావుగారు నిన్నసాయంకాలం జాతీయవారం సభయందు హిందూ ముస్లిము సఖ్యతగూర్చి ప్రసంగించుచు, సఖ్యత చెడి ద్వేషం పెరగడం ఎందుచేత కలుగునంటే, ఒకపక్షంవారు బలమధికమయి దుర్న్యాయాలకు గడంగినచ, అట్లాచేయగల శక్తి వారికున్నదని రెండోవారు భయపడుటవల్లను, కలుగుననిరి. అట్టిభయం లేకుండా చేయాలి, దుర్న్యాయాలు జరుగకుండా చూడాలి. అప్పుడే సఖ్యత కుదరగలదనిరి.

విపరీతమగుశక్తి ఒకరిలో నుండుటే యుద్ధాలకు కారణము. జపాను దుర్న్యాయం చేసిందని దానిమీదను యుద్ధానికి గడంగిన మిత్రమండలివారు యిప్పుడు క్షణంలో సర్వనాశనం చేయగల ఆటమికు బాంబులు ప్రయోగించుటవల్ల వారిది దుర్న్యాయమా వీరిది దుర్న్యాయమా అని సందేహింపవలసి వస్తున్నది. ఈ ఆయుధం రావడంవలన యే దేశం యొక్క భద్రత సుస్థిరంకాదు. దేశరక్షణ సిద్ధాంతాలే యికముందు మారిపోవాలి. సైనికబలాలకు ఎంతడబ్బు ఖర్చుచేసినా, యీ బాంబుల దాడి యెదుర్కొలేవు. సైన్యాలు నిరుపయోగము. కనుక సైన్యాలకై డబ్బు వృథా చేయ నవసరం లేదు. కనుక స్వరక్షణకు సైనిక బలం నిరుపయోగము కనుక, అహింసా విధానమే గత్యంతరము. అందుకు గాంధిగారి బోధనే ప్రపంచంలో అన్ని దేశాలు అనుసరించుట మంచిది." అని సూచించిరి.

సాంఘిక మత వైషమ్యాలకు కారణము, ఒక తెగవారు యింకో తెగను పీడించుకొనితిని, అన్ని సౌకర్యాలు తామే ఉంచుకొని, మిగిలినవారికి లేకుండా చేయడం. పూర్వం యిలా జరుగుటవల్లనే యీ సంఘాలలో తరతమ భేదాలు వచ్చినవి. అట్టిదానికి యికముందు తావు నొసంగరాదనిరి.

ఎస్. ఎం. ఫాసిలు గారు, ముస్లిము లధికంగానున్న రాష్ట్రాలలో హిందువులకు బలం లేదనియు, అల్పంగానున్న రాష్ట్రాలలోనే ముస్లిములకు అధికసంఖ్యవారు అన్యాయంచేస్తారను భయంకలదనియు, అది పోగొట్టిన సఖ్యత కుదురుననియు చెప్పిరి.

ఆర్. కృష్ణమూర్తిగారు కూడా ప్రసంగించిన పిమ్మట అధ్యక్షునకు వందనము అర్పించుటతో సభ ముగిసెను.

మదరాసులో హరిజన దినోత్సవం

చెన్నపురి, ఆగస్టు 12: "మద్రాసులో కొన్ని వేలమంది హరిజనులు అనేకవిధము లైన బాధలకు లోనౌతున్నారు. మద్రాసు హరిజన సేవక సంఘమువారు, మద్రాసు పౌరులు తమ దృష్టిని దీనిపైకి ఒకసారి ప్రసరింప జేయాలి" అని శ్రీ తట్టా రాఘవాచారిగారు హరిజన దినోత్సవ సందర్భమున చూళైలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ చెప్పారు. డా|| బి|| వి. భాష్యం అయ్యంగారు అధ్యక్షత వహించారు.

అధ్యక్షులు అస్పృశ్యతను నివారించుకోవాలని అగ్రజాతులవారికీ, త్రాగుడు మొదలైన దుర్వ్యసనాలు వదులుకోవాలనీ హరిజనులకు హితవిచ్చారు. డిసెంబరులో మహాత్ముడు మద్రాసు వచ్చినపుడు హరిజన వాడలకు తీసుకు వస్తామని హామీ ఇచ్చారు.

శ్రీయుతులు నిప్పట్ల రోశయ్య, కొమ్ము రాఘవయ్య, ధూళిపాళ తిరుపాలు, చంచల అంకయ్య, పదర్ల కొండయ్య, అంగలకుర్తి లింగయ్య, తాడిపర్తి లింగయ్య, అద్దంకి పాపయ్యగారలు తమ కులస్థులు పడుతున్న అవస్థలను దీనస్థితిని కండ్లకు కట్టేటట్లు చెప్పుచున్నారు.

వందనవాచకంతో సభ ముగిసింది.

ఓటరుల జాబితా

కేంద్ర శాసనసభా ఓటరులుగా నుండుటకు అర్హత ఏమనగా, ఆస్తిపన్ను రూ 20 గాని, వృత్తిపన్ను రూ 20 గాని, రాబడిపన్ను ఏమాత్రమైన గాని చెల్లించే వారందరు అర్హులే. కావున యీ అర్హత గల వారంతా తమపేరు జాబితాలో లేకుంటే 14-వ తేదీలోగా రిజిష్ట్రేషను ఆఫీసరుకి దరఖాస్తు పెట్టుకోవలెను. మదరాసు మహాజనసభ హాలులో దరఖాస్తు ఫారాలు దొరకును. 14 తే 12 గం లోగా అందరు తమ ఫారాలు పూర్తిచేసి ఆసభయందొసంగిన అధికారులకు అందజేయబడును.

అని కె. వెంకటస్వామి నాయుడుగారు అధ్యక్షులు తెల్పుచున్నారు.

పేద రయితనగా నెవరు?

సస్యాభివృద్ధికార్యక్రమం ప్రకారం ప్రతిజిల్లాలో అర్హులగు పేద రయితులకు పచ్చి ఎరువు విత్తనాలు రూ 2000 ల వరకు పంచిపెట్టమని ప్రభుత్వంవారు ప్రకటించిరి. అనంతపురం జిల్లా పెనుగొండలో రూ5/మాత్రమే శిస్తుకడుతున్న రయితులు గూడ పేదరయితులనిర్వచనంలోనికివచ్చుట లేదు. కనుక అనంతపూర్, బళ్ళారి, కడప, కర్నూలులందు పేదరయితు నను దానికి నిర్వచనం రివెన్యూ బోర్డువారు యీ దిగువ రీతి మార్చిరి.

1. స్వంతసాగు చేసుకుంటూరుసాలుకి 10 శిస్తు కడుతున్నవారు, 2. సాలుకి 75 లేక అంతకు తక్కువ శిస్తు కడుతున్న కౌలుదారుడు పేదరయితు లనిపించుకొందురు.

ఎక్కువ యిండ్లు కట్టాలి

మదరాసులో మధ్యతరగతి ప్రజల కొరకు ఎక్కువయిండ్లు కట్టించి యిమ్మని ప్రభుత్వంవారు తీసుకున్న యిండ్లు ఖాళీచేసి యిమ్మని కట్టుకునేవారికి సరకు యిమ్మని ప్రభుత్వంవారిని కోరుటకు తీర్మానింప కార్పొరేషను ప్రత్యేకసభ జరుపమని 13 గురు సభ్యులు కోరినందున 21 వ తేదీన మేయరు ప్రత్యేకసభ ఏర్పాటు చేసెను.

జీవితంలో శిల్పానికి స్థానం

సర్ కొండి రామమూర్తిగారి ప్రసంగం

చెన్నపురి, ఆగస్టు 12: "భారత పునరుద్ధారణంలో విద్యను శాస్త్రదీక్షను సంలించకుండా, విజ్ఞానశాస్త్రంపై దృష్టిని లగ్నంచేస్తున్నాం. కాని శిల్పంఅంటే ఇప్పటికి మనంచూపే శ్రద్ధాభక్తులు ఎంతమాత్రం చాలవు. ఏ జాతియొక్కగాని ఆధ్యాత్మిక భాగ్యానికి సూచిక ఆజాతి శిల్ప ఊర్జస్వంతమే" అని సర్ కొండి వెంకట రామమూర్తిగారు నిన్న సాయంత్రం లక్ష్మీపురం యువజన సమితిలో జీవితంలో శిల్పానికిగల స్థానాన్ని వివరిస్తూ చెప్పారు. దీ. బ. కె. ఎస్. రామస్వామి శాస్త్రిగారు అధ్యక్షత వహించారు.

శ్రీ రామమూర్తిగారు ఇట్లా చెప్పారు: ప్రాచ్య, ప్రతీచీశిల్పాలు భిన్నతత్వంగలవి. భారత శిల్పనిత్య సత్యాన్వేషణాపాశ్చాత్య శిల్పి ప్రకృతి సౌందర్యాన్ని ఐహిక సంబంధమైన విషయాలనే చిత్రిస్తాడు. మానవుని హృదయాన్ని స్పందించే ఏకాగ్రత సౌందర్యోపాసన. జీవితానికి నివేదించేది సౌజన్యం. మనస్సుకు విజ్ఞానించేది సత్యం. ఈమూటికీ సమానగుణం సఖ్యమే. పాశ్చాత్యులు ఐహిక విషయాలకు ప్రాధాన్యమిస్తారు. ప్రాచ్యదేశస్థులు ఆముష్మికానికి, ఆత్మకు అగ్రస్థానమిస్తారు. హిందువులు జగత్తును ఏకంగానూ, ద్వైతంగాను వర్ణిస్తారు. దాన్నే సచ్చిదానందమంటారు. అది ఏకసంకల్పరూపమే గాబట్టి దాన్ని విభజించటానికి వీలులేదు. సర్వజీవులకూ, సర్వజ్ఞానానికీ అదే ఆధారం. అది అచంచలమైనది అసాధ్యమైనది.

ఆధ్యాత్మిక శిల్పం హృదయంనుంచి ప్రవహిస్తుంది. దానికి ఐహిక శిల్పానికి లేని ఒక నూతనత్వం వాజ్మానసతనం ఉంటయి. ఆధ్యాత్మిక శిల్పం శుద్ధశిల్పం. భౌతికశిల్పం సంయుజశిల్పం. ఆధ్యాత్మిక శిల్పం రసానుభవ స్వేచ్ఛనుపాధనం. ఐహిక శిల్పలక్ష్యం రసాత్మక స్థాయి శిల్పానికి ఇరువు ఐక్యం. విజ్ఞానానికి పీఠం ద్వైతం. శిల్పం నిర్గుణాత్మకం. విజ్ఞానం పరస్పర సంబంధకం. శిల్ప, విజ్ఞానాలకు ముని దర్శనశాస్త్రం. ఆత్మానుగతమైన ఐక్యాన్ని జడానుగతమైన భిన్నత్వానికి అవి అనువదిస్తుంది. ఆత్మ నిత్యసత్యము. జీవితానికి ఆత్మ ఆధారం. శిల్పం హృదయంగమం. ఏజాతి ఆత్మగా ఉత్సాహశక్తులుగా నిక్షేపించినవా, ఆజాతి శిల్పంక్షీణిస్తుంది. కవిత్వానికి, సంగీతానికి, శిల్పానికి, స్పందించి చలించి చైతన్యం వహించిన జాతి జడత్వంలో పడిపోతుందనాలి. నట్టి ఐహిక శిల్పానికే అతిగా గంతులు వేసే జాతి గంగవెర్రు లెత్తిందన్నమాట.

ఇప్పుడు విజ్ఞానానికి, దర్శనశాస్త్రానికి కల్యాణమవుతోంది. దానికి పౌరోహిత్యుడు గణితం. అయితే ఈసందర్భంలో వినిపించే సంగీతం సమగ్రతిలో లేదు. ఇప్పుడు ఆధ్యాత్మిక ప్రపంచంనుంచి సంగీతం వినిపిస్తోంది. ఈ ఆధ్యాత్మిక విద్యను భారతజాతికన్న హెచ్చు అభ్యసించిన జాతిలేదు. ఈ అధ్యయనం లోకకల్యాణానికి తోడ్పడునుగాక.

వందనవాచకంతో సభ ముగిసింది.

హరికథా కాలక్షేపం

మద్రాసు రెడ్డి రామన్న వీధిలో శ్రీరామకృష్ణ చైతన్యమందిరంలో శ్రీమాన్ అకిరొపుల వెంకట నరసింహదాసుగారు సంపూర్ణ రామాయణమును హరికథా కాలక్షేపము జరిపిరి. ఆర్య వైశ్యులు అమితానందమును తెలుపుచూ విద్వత్తుకు మెచ్చి సువర్ణ గంటాయుత సింహలలాట కంకణమును బహూకరించి "హరికథా శార్దూల" మను బిరుదము నొసంగిరి.

పాదరక్షల పరిశ్రమ

యుద్ధానంతరపు ప్లాను

యుద్ధానంతరము ఇండియాలో పాదరక్షల పరిశ్రమ నభివృద్ధి చేయుటకు స్థితిగతులను పరిశీలించుటకుగా ఆల్ ఇండియా ఫుట్‌వేర్ అసోసియేషను ఫెడరేషను ప్రెసిడెంటును, ఇండియా గవర్నమెంటు ప్లానింగ్ కమిటీ సెలక్షను పానెల్ మెంబరునగు రజబ్ అహ్మదుగారు విమానములో ఇంగ్లండు వెళ్లినారు. ఇంగ్లండు నుంచి వీరు అమెరికా వెళ్లెదరు. రజబ్ అహ్మదుగారు ఇండియా పాదరక్ష పరిశ్రమ అభివృద్ధికి కావలసిన ఆధునిక యంత్ర సామగ్రి సంగోను ఫెడరేషను సభ్యులకుగాను సేకరించెదరు. దేశీయ పాదరక్ష పరిశ్రమ అభివృద్ధికిగాను బ్రిటిషు పారిశ్రామికులు పశ్చిమ పారిశ్రామికులు కలసి పనిచేయు నవకాశములు కూడ పరిశీలించెదరు. రజబ్ అహ్మదుగారు "ఫుట్‌వేర్ మాగజన్" ఆఫీసు పత్రికను స్థాపించుటకు ప్రభుత్వపు అనుమతి పొందియున్నారు. ఈ రకపు పత్రికలలో ఇండియాలో ఇదే మొదటిది.

కావలెను

ఇద్దరు తెలుగు ట్రెయిన్డ్ టీచర్లు కావలెను. జీతము నెలకు రు 25/-. 25-8-45 లోపు దరఖాస్తులు పంపవలయును. వివరములకు: ఎం. ఫ్రాంకి, నాజరేత్ పురము, సెంతామస్‌మౌంట్, మదరాసు.

బెంగాల్ నాగపూర్ రైల్వే

నోటీసు

ప్రయాణీకుల సామాను రైలు పెట్టెలలో వెంటనుంచుకొను సామాను

ప్రకృతము ట్రెయినుసర్వీసులు తగ్గించి యున్నపుడు ప్రయాణీకులు రైలుపెట్టెలలో తమతో తీసికొనిపోవు సామానువల్ల అసౌకర్యము కలుగుచున్నది.

ఇకముందు ప్రయాణీకుడు తను కూర్చుండుచోట సీటుక్రింద తేలికగా ఇమడగలుగు సామానులుమాత్రమే రైలు పెట్టెలోనికి తీసికొనిపోనివ్వబడును.

ప్రయాణము చేయదలచినవారికి — మీరు ప్రయాణముచేయక తప్పనిచో — తేలికగా ప్రయాణంచెయ్యండి.



శిశువుల చర్మాన్ని చల్లగాను, పగలకుండాను వుంచుతుంది.

బిడ్డలకు కూటికూర టాల్కంపౌడరు Cuticura Talcum Powder వాడండి—కోమలమైన చర్మానికి అదే మంచిది.

కూటికూర టాల్కం పౌడరు

CUTICURA TALCUM POWDER



ప్రసిద్ధిచెందిన చిప్డైమండ్ ఆయిల్ ఎక్స్‌పెల్లరులు

భారతదేశమున తరతరాల నుంచి వేలకొలది పని చేయుచున్నవి

ఇంజనీర్లు, బెజవాడ.
స్వదేశసంస్థానములతో సహా మద్రాసు రాజధానికి సోల్ ఏజంట్లు

కె. యల్. నరసింహారావు అండ్ సన్సు,

వజ్రములు

సురజ్‌మల్స్

313, ఎస్‌ప్లనేడ్ * మద్రాస్.

ఇది ప్రాస్పెక్టసు కాదు

(ఈ పేర్లకు ఇండియా రక్షణనిబంధన 94. ఏ. ప్రకారము కేంద్రప్రభుత్వమువారి అనుమతి పొందడమైనది. ఈ అనుమతి యొసంగుటలో, యే స్కీములయొక్క ఆర్థికసౌష్ఠవమును గురించిగాని, చేసిన స్టేటుమెంటులయొక్కయు, వెల్లడించిన అభిప్రాయముల యొక్కయు యధార్థతనుగురించిగాని యిండియాగవర్నమెంటువారు యేలాటి బాధ్యతను వహించుటలేదని స్పష్టముగా తెలిసికొనవలసియున్నది.)

ది వాన్‌గార్డు ఫైర్ అండ్ జనరల్ యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.

రిజిస్టర్డు ఆఫీసు: 308-309, లింగిచెట్టివీధి, జి. టి. మదరాసు.

అనుమతిపొందిన మూలధనము	రు. 1,00,00,000	(రు. ఒక కోటి)

ఇకొకంటాక్సు లేకుండ, వాటా 1 కి రు 10/-ల వంతున 5½% క్యుములేటివు ప్రిఫరెన్సు షేర్లు 29,000 లు గాను వాటా 1 కి రు. 10/- లు వంతున సాధారణవాటాలు 9,70,000 లు గాను వాటా 1 కి రు. 1/- వంతున డెఫర్డు షేర్లు 10,000 గాను విభజింపబడినవి.

చందావేసిన మూలధనము	రు. 10,00,000	(రు. పది లక్షలు)
చెల్లించిన మూలధనము	రు. 7,58,212-8-0	

ప్రస్తుతము జారీచేయునది

వాటా 1 కి రు. 10/-ల వంతున 1,50,000 సాధారణ వాటాలు దిగువ విధముగా చెల్లించవలెను.

దరఖాస్తుతో రు. 2-8-0. అలాటుమెంటుపిదప రు. 2-8-0

మిగతా సొమ్ము అడిగినప్పుడు తడవకు రు. 2-8-0 లు వంతున మూడు నెలలకు తక్కువగాని వ్యవధితో చెల్లించవలెను.

ఈ వాటాలు యావత్తు అండర్‌రైట్ చేయబడినవి. అందులో 12½ లక్షలు మద్రాసు, 13-14 సెకండ్‌లైన్‌బీచి, మెసర్సు ట్రోజన్ అండ్ కంపెనీ (మద్రాసు స్టాకు యెక్స్ఛేంజి మెంబర్లు) వారున్ను 2½ లక్షలు మద్రాసు, 310-311, లింగచెట్టి వీధి, మెసర్సు వి. ఎస్. కృష్ణస్వామి అండ్ కంపెనీ (మద్రాసు స్టాకు యెక్స్ఛేంజిమెంబర్లు) వారున్ను అండర్‌రైట్ చేయుచున్నారు.

పరిపాలక వర్గము:

1. సి. ఎన్. ముత్తురంగ మొదలియారుగారు, మొలనీరోడ్డు, త్యాగరాయనగర్, మద్రాసు, డైరెక్టర్, వాన్‌గార్డు యిన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్.
2. ఖాన్ బహదూర్ ఆదంహాజీ మహమ్మద్ సేట్ గారు, నెం. 7, బందర్‌వీధి, మదరాసు, డైరెక్టర్: రిజర్వుబ్యాంక్ ఆఫ్ యిండియా (సెంట్రల్ బోర్డు) కొచ్చిన్‌స్టేట్ పవర్ అండ్ లైట్ లిమిటెడ్, మైసూరు ప్లాంటేషన్సు లిమిటెడ్, రాణి (మద్రాసు) లి||
3. టి. ఆర్. గణపతి అయ్యరుగారు, "టిమూర్ హౌస్" గోపాలపురం, మద్రాసు, డైరెక్టర్: చంద్రా లిమిటెడ్, గోపాలపురం ఫండ్ లిమిటెడ్, హిందుస్థాన్ ట్రాన్స్‌పోర్టు లిమిటెడ్, వాన్‌గార్డు యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, రాణి (మద్రాసు) లిమిటెడ్, ట్రేడర్సు అండ్ యిన్వెస్టుమెంట్సు లిమిటెడ్, జ్యోతి కన్‌స్ట్రక్షన్ కంపెనీ, లిమిటెడ్.
4. సి. ఎస్. లోగనాథన్ గారు, 10, మౌంట్‌రోడ్డు, మద్రాసు, పార్టనర్, లౌరాజ్యూర్ అండ్ కంపెనీ., సెస్టు ఎండ్ ట్రేడింగ్ కంపెనీ, ఆర్మ్‌స్ట్రాంగ్ అండ్ కంపెనీ; డైరెక్టర్: ది కంబైండు కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్.
5. పి. సూర్యనారాయణగారు, 75, గోడౌన్‌వీధి, జి. టి. మదరాసు, డైరెక్టర్: ది ఆపర్ టెక్స్‌టయిల్సు లిమిటెడ్, ది వాన్‌గార్డు యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, ది వాన్‌గార్డు ప్రావిడెంట్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, వెంకులం రబ్బర్సు, లి||
6. ఎస్. చెన్నయ్యప్ప మొదలియార్ గారు, పోర్టు, యిరోడు, డైరెక్టరు: ది ఆపర్ టెక్స్‌టయిల్సు లిమిటెడ్, ది వాన్‌గార్డు ప్రావిడెంట్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.
7. టి. రంగనాథ మెహతాగారు, "మెహతాస్ గార్డెన్సు" బార్నాబి రోడ్డు, కిల్పాక్, మదరాసు. డైరెక్టర్, శ్రీ వెంకటేశ మిల్సు లిమిటెడ్.
8. వి. పి. వార్డెగారు, C/o ఆర్. ఆర్. నబార్ అండ్ కంపెనీ, దలాల్ స్ట్రీట్, పోర్టు బొంబాయి, డైరెక్టరు, బ్యాంకు ఆఫ్ మహారాష్ట్ర లిమిటెడ్, కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్. టి. వి. వందే కార్ వెహికిల్ వర్క్సు లిమిటెడ్. బొంబే కో-ఆపరేటివు ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్. బ్లాకం మాన్యుఫాక్చరింగ్ కంపెనీ లిమిటెడ్. స్వస్తిక్ సేఫ్ డిపాజిట్ అండ్ యిన్వెస్టుమెంటు లిమిటెడ్. వసంత్ యిన్సూరెన్సు కంపెనీ లి||., బొంబే స్వదేశీ కో-ఆపరేటివు స్టోర్సు లిమిటెడ్. సరస్వత్ కో-ఆపరేటివు బ్యాంకు లిమిటెడ్. వాన్‌గార్డు యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్. ట్రావెన్కూర్ కెమికల్ ఇండస్ట్రీస్ లి||
9. హెచ్. డి. రాజాగారు, "వృందావన్" బోన్ రోడ్, త్యాగరాయనగర్, మదరాసు. చేర్మన్: శ్రీ ప్రెస్ జర్నల్సు (మద్రాస్) లిమిటెడ్. డైరెక్టర్: రాణి (మదరాసు) లిమిటెడ్. ది వాన్‌గార్డు యిన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్. ది వాన్‌గార్డు ప్రావిడెంట్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్.

ఆడిటర్లు: ఎం. ఎస్. కృష్ణస్వామి అండ్ జగన్నాథన్, 5, సాంబశివం వీధి, త్యాగరాయనగర్, మదరాసు.

లీగల్ అడ్వయిజరు: ఎన్. రాజగోపాల అయ్యంగార్, ఎం. ఎ., ఎం. ఎల్., "నార్టన్ లాడ్జి" లజ్ చర్చి రోడ్, మైలాపూరు-మదరాసు.

బ్రోకర్లు: ట్రోజన్ అండ్ కో, 13-14 సెకండ్‌లైన్‌బీచి, మద్రాసు. వి. ఎస్. కృష్ణస్వామి అండ్ కో, 310-11 లింగచెట్టివీధి, మద్రాసు.

1913 యిండియన్ కంపెనీస్ ఆక్టు నిబంధనల ప్రకారము ప్రస్తుతపు షేరు హోల్డర్లకు జాబులు పోస్టులో పంపబడినవి. దరఖాస్తు ఫారములున్ను రినన్సియేషన్ ఫారములున్ను షేరు హోల్డర్లకు జారీచేయబడియున్నవి. షేరు హోల్డర్లకు యీ ఆఫరు 1945 ఆగస్టు 15-వ తేదివరకు అమలులో వుండును. ఆతేది తరువాత షేర్లను వారి యిష్టానుసారముగా పరిష్కరించుటకు డైరెక్టర్లు తమకు హక్కు వుంచుకొనుచున్నారు.

(బోర్డువారి అనుమతిని)

హెచ్. డి. రాజా,

1-8-1945. జనరల్ మేనేజరు.